క్లుప్తంగా

నోముల ఉప సర్పంచ్‌గా దూసరి లావణ్య



నియామక పత్రం అందుకుంటున్న దూసరి లావణ్య

మంచాల: నోముల గ్రామంలో నూతన ఉప సర్పంచ్‌గా దూసరి లావణ్య చెన్నయ్యగౌడ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. బుధవారం మంచాల ఎంపీఓ తేజ్‌సింగ్, సూపరింటిండెంట్ ఎల్లంకి జంగయ్య గౌడ్ ఆధ్వర్యంలో నోముల గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఉప సర్పంచ్ ఎన్నిక నిర్వహించారు. ఈ ఎన్నికల్లో వార్డు సభ్యులు ఏకగ్రీవంగా లావణ్య చెన్నయ్య గౌడ్‌ను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి దివ్య, సర్పంచ్ బాలరాజ్, వార్డు సభ్యులు బుట్టి సుగుణమ్మ, వెంకట్‌రెడ్డి, హన్మంత్, శివకుమార్, చింత కింది వీరేశ్, సునిత, నవనీత తదితరులు పాల్గొన్నారు.

బహిరంగంగా చెత్త వేస్తే చర్యలు తప్పవు



బహిరంగంగా చెత్త వేసిన వ్యక్తికి చలాన్ రశీదు ఇస్తున్న శానిటరీ ఇన్‌స్పెక్టర్ ప్రవీణ్

తుర్కయంజాల్: బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేస్తే చర్యలు తప్పవని మున్సిపల్ కమిషనర్ హెచ్చరించారు. ఇంటింటికి చెత్తను సేకరించడానికి వచ్చే స్వచ్ఛ ఆటోలకు చెత్త అందజేయాలన్నారు. ఎక్కడ పడితే అక్కడ చెత్త వేసి పరిసరాలను అపరిశుభ్రంగా తయారు చేయొద్దన్నారు. బహిరంగంగా చెత్త వేస్తే రూ.500 నుంచి 10వేల వరకు జరిమానా వేస్తామని ఆయన తెలిపారు. బుధవారం మాసబ్ చెరువులో చెత్త వేయడానికి ప్రయత్నిస్తున్న ఇద్దరు వ్యక్తులకు రూ. 500 చొప్పున చలానా విధించి, తిరిగి వారితోనే చెత్తను ఎత్తించారన్నారు. పుర స్వచ్ఛతకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ ప్రవీణ్, జవాన్లు శివ, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

చట్ట సభల్లో అవకాశం కల్పించాలని ర్యాలీ



ఇబ్రహీంపట్నంలో ముదిరాజ్ కులస్తుల ర్యాలీ

ఇబ్రహీంపట్నం: చట్ట సభల్లో ముదిరాజ్ కులస్తులకు అవకాశం కల్పించాలని సంఘం ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నంలో బుధవారం ర్యాలీ నిర్వహించారు. ముదిరాజ్‌లకు ప్రాధాన్యత కల్పించని పార్టీలకు రానున్న ఎన్నికల్లో తగిన రీతిలో గుణపాఠం చెబుతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షుడు బి మల్లేశ్, నియోజకవర్గ అధ్యక్షుడు భిక్షపతి, జలమోని రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం



క్షీరాభిషేకం చేస్తున్న తాండ్ర రవీందర్

యాచారం: కేంద్ర ప్రభుత్వం వంటగ్యాస్ ధర తగ్గించినందుకు బుధవారం యాచారం మండల కేంద్రంలో బీజేపీ మండల అధ్యక్షుడు తాండ్ర రవీందర్ ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. వంట గ్యాస్‌పై రూ.200, ఉజ్వల గ్యాస్‌పై రూ.400 తగ్గించినందుకు గాను సాగర్‌రోడ్డుపై అంబేడ్కర్ చౌరాస్తా వద్ద మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పల్లపు నరేశ్, నడుకుడి కృష్ణ, పత్తి రాజు, విష్ణురెడ్డి, లక్ష్మణ్, హరికృష్ణ, శ్రీనువాస్‌గుప్తా, వేణు, సంగెం శ్రీనాథ్, బన్నోశివ తదితరులు పాల్గొన్నారు.

ఆమనగల్లు: ఆమనగల్లు పట్టణంలోని జాతీయ రహదారిపై ప్రధాని మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రాంపాల్‌నాయక్, వైస్ చైర్మన్ దుర్గయ్య, మున్సిపాలిటీ అధ్యక్షుడు శ్రీకాంత్‌సింగ్, కౌన్సిలర్లు చెన్నకేశవులు, తదితరులు పాల్గొన్నారు. మాడ్గుల మండలంలో అధ్యక్షుడు పెద్దయ్యయాదవ్, ఉపాధ్యక్షుడు కాటం రాజుగౌడ్, తదితరులు పాల్గొన్నారు.



ఆమనగల్లులో క్షీరాభిషేకం చేస్తున్న రాంపాల్‌నాయక్, శ్రీకాంత్‌సింగ్



ఇబ్రహీంపట్నంలోని ఓ దుకాణంలో సందడి చేస్తున్న మహిళలు



ఇబ్రహీంపట్నంలో రాఖీలు కొనుగోలు చేస్తున్న మహిళలు



మెగాసిటీ స్కూల్‌లో రాఖీ కడుతున్న చిన్నారులు

ప్రేమకు ప్రతీక.. రక్షాబంధన్

అన్నతమ్ముళ్ల, అక్కాచెల్లెళ్ల ప్రేమానుబంధానికి ప్రతీకగా రక్షాబంధన్ జరుపుకుంటారు. సోదరులు తమకు రక్షగా ఉండాలని ఎల్లప్పుడు సుఖసంతోషాలతో వారు జీవించాలని భగవంతుడిని వేడుకుంటూ సోదరీమణులు రాఖీ కడతారు. వారికి ఎల్లవేళలా బాసటగా నిలుస్తామని అన్నదమ్ముళ్లు భరోసా కల్పించడమే రక్షాబంధన్. గురువారం రాఖీ పర్వదినాన్ని పురస్కరించుకొని బుధవారం మండలంలోని రాఖీ దుకాణాల వద్ద మహిళలు సందడి చేశారు.



తలకొండపల్లి పాఠశాలలో రక్షాబంధన్



ఇబ్రహీంపట్నం రూరల్: రాఖీలు కడుతున్న చిన్నారులు



ఆమనగల్లు: రాఘవేందర్‌రెడ్డికి రాఖీ కడుతున్న విద్యార్థినులు



ఆమనగల్లులో రాఖీ కొంటున్న మహిళలు

బీజేపీ మున్సిపల్ ఉపాధ్యక్షుడిగా జగదీశ్



పుట్ట జగదీశ్

ఇబ్రహీంపట్నం: ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ బీజేపీ ఉపాధ్యక్షుడిగా పుట్ట జగదీశ్‌ను నియమిరచారు. ఈ మేరకు ఆ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షుడు బూడిద నర్సింహ్మారెడ్డి ఉత్తర్వులు జారిచేశారు. అనంతరం జగదీశ్ మాట్లాడుతూ తనపై ఎంతో నమ్మకంతో ఈ పదవి అప్పగించినందుకు వారి ఆశలు వమ్ము చేయకుండా పార్టీ అభివృద్ధికి కృషిచేస్తానని ఆయన తెలిపారు.

పశువులకు వ్యాధులు సోకకుండా చర్యలు



ఉప్పరిగూడలో పశువు వైద్య శిబిరం

ఇబ్రహీంపట్నం రూరల్: పశువులకు వ్యాధులు సోకకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు బూడిద రాంరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఇబ్రహీంపట్నం మండలంలోని ఉప్పరిగూడ గ్రామంలో పశువులకు ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా 100 పశువులకు గర్భకోశ, సాధారణ చికిత్సలు చేశారు. అనంతరం బూడిద రాంరెడ్డి మాట్లాడుతూ పశువులకు సకాలంలో చికిత్సలు చేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో పీఎస్‌ఎల్డీఏ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రవణ్‌కుమార్, వీఏఎస్‌లు డాక్టర్ సురేందర్, సురేష్‌బాబు, జేవీఓ ప్రసూన, గోపాల మిత్రలు జగన్, నర్సింహా, అరుణ, మానస తదితరులు పాల్గొన్నారు.

మర్రి జనార్దన్‌రెడ్డిపై చర్యలు తీసుకోవాలి

ఆమనగల్లు: తెలకపల్లి మండలంలో కాంగ్రెస్ నాయకులను పిస్టల్‌తో కాల్చివేస్తానని బెదిరించిన నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డిపై చర్యలు తీసుకోవాలని కల్వకుర్తి నియోజక వర్గ యూత్‌కాంగ్రెస్ అధ్యక్షుడు అనిల్‌గౌడ్ పేర్కొన్నారు. బుధవారం ఆమనగల్లు పోలీస్ స్టేషన్‌లో యూత్ కాంగ్రెస్ నాయకులతో కలిసి మర్రి జనార్దన్‌రెడ్డిపై ఎస్‌ఐ బాల్‌రాంకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో కాల్చివేస్తానని బెదిరింపులకు పాల్పడడం బాధాకరమన్నారు. ఈ విషయంలో ఎమ్మెల్యేను చట్ట పరంగా శిక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల యూత్‌కాంగ్రెస్ అధ్యక్షుడు రాజశేఖర్, కల్వకుర్తి తాలుకా కార్యదర్శి అలీ, జంగయ్యగౌడ్, కృష్ణ యాదవ్, మహేశ్, సురేశ్, రాజు, జంతుక మహేశ్, వస్పుల సురేశ్ తదితరులు పాల్గొన్నారు.



ఎస్‌ఐ బల్‌రాంకు ఫిర్యాదు అందిస్తున్న యూత్ కాంగ్రెస్ నాయకులు

గీత కార్మికుడి కుటుంబానికి ఆర్థిక సాయం



ఇబ్రహీంపట్నం: సాయం అందజేస్తున్న నేతలు

కడ్తాల్: మండల పరిధిలోని చరికొండ గ్రామానికి చెందిన గీత కార్మికుడు అబ్బయ్యగౌడ్ ఇటీవల తాటిచెట్టుపై నుంచి కిందపడి మృతి చెందాడు. బుధవారం బాధిత కుటుంబానికి చరికొండ గ్రామ గౌడ సంఘం రూ.32 వేలు, ఎంపీటీసీ రాములుగౌడ్ రూ.5 వేలు, అద్దాల జగాల్ రూ.2 వేలు, లాలికోట జంగయ్య రూ.2 వేలు, లాలికోట శ్రీను రూ. ఒక వెయ్యి సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ భారతమ్మ నర్సింహాగౌడ్, ఎంపీటీసీ అద్దాలరాములుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థినికి సాయం అందజేత

ఇబ్రహీంపట్నం: పేదరికం చదువుకు అడ్డుకావద్దని పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు కన్నయ్యగారి గోవర్దన్ యాదవ్ ఆర్థిక సాయం అందజేశారు. ఎంబీబీఎస్‌లో నిరుపేద కుటుంబానికి చెందిన మేఘన 11 వేల ర్యాంకు సాధించి సీటు దక్కించుకుంది. ఈ సందర్భం ఆయన మాట్లాడుతూ పేద విద్యార్థులను చదువులో ప్రోత్సహించాలన్నారు. సంఘం నాయకులు ఎం రాజు, చంద్రశేఖర్, ఆనంద్, హరి ప్రసాద్, జమీర్, గోపాల్‌నాయక్‌లు పాల్గొన్నారు.

గోలి శ్రీనివాస్‌రెడ్డికి అభినందనల వెల్లువ

కడ్తాల్: రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్‌గా నియమితులైన, బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు గోలి శ్రీనివాస్‌రెడ్డిని బుధవారం సింగిల్‌విండో చైర్మన్ గంప వెంకటేశ్ గుప్తా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయనకు బొకె అందజేసి పలువురు నాయకులు అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పార్టీ అభివృద్ధికి అంకిత భావంతో పనిచేసే వారికి తగిన గౌరవం, గుర్తింపు ఇస్తుందనడానికి ఇదీ నిదర్శనమన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు హన్మానాయక్, రైతుబంధు మండల అధ్యక్షుడు వీరయ్య, బీఆర్‌ఎస్ జిల్లా నాయకులు భాస్కర్‌రెడ్డి, చందోజీ, జహంగీర్‌అలీ, సర్పంచ్ సులోచన, సాయిలు, ముత్తికృష్ణ, జంగయ్యగౌడ్, మహేశ్‌గౌడ్, నర్సింహా పాల్గొన్నారు.



శుభాకాంక్షలు తెలిపిన వెంకటేశ్‌గుప్తా

ఆమనగల్లులో..

జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ డైరెక్టర్ వస్పుల జంగయ్య, మాజీ సర్పంచ్ గుర్రం కేశవులు, మాజీ చేనేత సంఘం అధ్యక్షుడు కోట కృష్ణయ్య, కసిరెడ్డి సాయినాద్‌రెడ్డి తదితరులు పుష్పగుచ్ఛం అందించి శాలువా కప్పి సత్కరించారు.

రెగ్యులరైజ్ చేయాలని నిరసన



నిరసన వ్యక్తం చేస్తున్న ఉద్యోగులు

ఆమనగల్లు: సమగ్ర శిక్షా ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని, వేతన స్కేల్ అమలు చేయాలని సమగ్ర శిక్షా ఉద్యోగుల జిల్లా జాయింట్ యాక్షన్ కమిటీ కోశాధికారి సాయికుమార్ కోరారు. ఆమనగల్లు పట్టణంలోని కస్తూర్బా గిరిజన బాలికల పాఠశాల ఎదుట బుధవారం భోజన విరామ సమయంలో సమగ్ర శిక్షా ఉద్యోగులు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా నల్ల రిబ్బన్ కట్టుకుని బతుకమ్మఆడి నిరసన వ్యక్తం చేశారు. ఎస్‌ఓ పద్మజ్యోతి, షేక్ అహ్మద్, కిషన్, మల్లేశ్, ధనలక్ష్మి పాల్గొన్నారు.

19వరకు ఓటరు జాబితా సవరణకు అవకాశం

ఇబ్రహీంపట్నం: ఓటర్ జాబితాలో సవరణకు సెప్టెంబర్ 19వ వరకు అవకాశం ఉందని ఆర్డీవో అనంతరెడ్డి తెలిపారు. వివిధ రాజకీయపక్షాల ప్రతినిధులతో బుధవారం ఇబ్రహీంపట్నంలోని ఆర్డీవో కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేసి కొత్త ఓటర్ల జాబితాను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ పక్షాలకు అందజేసిన ఓటర్ల జాబితాను క్షుణంగా పరిశీలించి సలహాలు, సూచనలు తెలియజేయాలని కోరారు. ఎన్నికల సంఘం ఆదేశానుసారం ప్రతి బుధవారం వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఆర్డీవో కార్యాలయంలో సమావేశం నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఎన్నికల డిప్యూటీ తహసీల్దార్ యశ్వంత్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఆర్డీవో అనంతరెడ్డి

నాభిశిల విగ్రహప్రతిష్ఠాపనకు విరాళం



విరాళం అందజేస్తున్న దండెం సోదరులు

అబ్దుల్లాపూర్‌మెట్ : పెద్దఅంబర్‌పేట గ్రామంలో నిర్మిస్తున్న నాభిశిల (బొడ్రాయి అమ్మవారు) మరియు పోత లింగన్నల విగ్రహాల పునఃప్రతిష్ఠ మహోత్సవానికి దండెం నర్సింహా రెడ్డి, 7వ వార్డు కౌన్సిలర్ దండెం కృష్ణా రెడ్డి, పీసీసీ ప్రచార కమిటీ సభ్యుడు దండెం రాంరెడ్డిలు బుధవారం రూ.1,55,555ల విరాళాన్ని పెద్దఅంబర్‌పేటకు చెందిన కౌన్సిలర్లకు అందజేశారు.

గిరి'జన జాతర'



తీజ్ వేడుకలో సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి

కడ్తాల్: గిరిజన సంప్రదాయానికి ప్రతీక తీజ్ అని ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, ఎమ్మెల్సీ నారాయణరెడ్డి, బీజేపీ నేత ఆచారి, కాంగ్రెస్ నేతలు అయిళ్ల శ్రీనివాస్‌గౌడ్, రాఘవేందర్‌రెడ్డి, ఎంపీపీ కమ్లీమోత్యానాయక్, జెడ్పీటీసీ దశరథ్ నాయక్, సింగిల్‌విండో చైర్మన్ వెంకటేశ్‌గుప్తా, సర్పంచ్‌ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీనర్సింహారెడ్డి, సర్పంచ్ తులసీరాంనాయక్ అన్నారు. మైసిగండి గ్రామంలో నిర్వహించిన వేడుకలకు వారు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి, ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ రాఘవేందర్ రెడ్డి, ఎంపీపీ కమ్లీమోత్యానాయక్, జెడ్పీటీసీ దశరథ్‌నాయక్, పీసీసీ సభ్యుడు శ్రీనివాస్‌గౌడ్, సింగిల్‌విండో చైర్మన్ వెంకటేశ్‌గుప్త, ఉప సర్పంచ్ రాజారామ్, రెడ్యానాయక్, ఎంపీడీవో రామకృష్ణ, భాస్కర్, రెడ్యానాయక్, మోత్యనాయక్, జవహర్‌నాయక్, పాండునాయక్, కిషన్, తదితరులు పాల్గొన్నారు.



కడ్తాల్: తీజ్ వేడుకల్లో మొలకల బుట్టతో ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్



తీజ్ వేడుకల్లో నృత్యం చేస్తున్న చేస్తున్న ఎమ్మెల్సీ

సమస్యల పరిష్కారానికి కృషి

ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి

ఇబ్రహీంపట్నం: నియోజకవర్గంలో మౌలిక వసతుల కల్పనకు కృషిచేస్తానని ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి తెలిపారు. బుధవారం ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనంలో ఆయన మాట్లాడుతూ భాగ్యనగర్ కాలనీలో అంతర్గత మురుగు కాలువల నిర్మాణానికి రూ.1.60 కోట్లను మంజూరుచేయనున్నట్లు తెలిపారు. నియోజకవర్గం అభివృద్ధికి రాజీలేకుండా కృషిచేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను కాలనీవాసులు ఘనంగా సన్మానించారు.

తుర్కయంజాల్: సమస్యల పరిష్కారానికి తన వంతు సహాయ సహకారం అందిస్తానని మంచిరెడ్డి కిషన్‌రెడ్డి అన్నారు. తుర్కయంజాల్‌లో పలు కాలనీల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని మాజీ సర్పంచ్ చెవుల దశరథ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేశారు.



తుర్కయంజాల్: ఎమ్మెల్యేతో కాలనీల వాసులు

ఓటు నమోదు చేసుకోండి

ఆర్డీఓ శ్రీనునాయక్

ఆమనగల్లు: 18 సంవత్సరాలు నిండిన వారు తప్పనిసరిగా ఓటు నమోదు చేసుకోవాలని కల్వకుర్తి ఆర్డీఓ శ్రీనునాయక్ పేర్కొన్నారు. ఆమనగల్లు పట్టణంలోని చెంచు కాలనీలో బుధవారం ఓటుహక్కుపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా శ్రీనునాయక్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు ఎంతో విలువైందన్నారు. దాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఎన్నికల్లో తప్పనిసరిగా ఓటర్లు ఓటు వేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ లలిత, ఎంపీడీఓ ఫారుక్‌హుస్సేన్, ఏఎస్‌ఐ యాదయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మండ్లి రాములు తదితరులు పాల్గొన్నారు.



చెంచులతో మాట్లాడుతున్న ఆర్డీఓ శ్రీనునాయక్

ఇళ్ల నిర్మాణానికి జెడ్పీటీసీ చేయూత



సిమెంట్, స్టీల్ పంపిణీ చేస్తున్న ట్రస్టు సభ్యులు

తలకొండపల్లి: నిరుపేద ఇళ్ల నిర్మాణానికి ఉప్పల ట్రస్టు చైర్మన్, జెడ్పీటీసీ ఉప్పల వెంకటేశ్ చేయూతనందించాడు. మండల పరిధిలో పడకల్‌కు చెందిన సుజాత ఇటీవల నూతన ఇంటి నిర్మాణం చేపట్టింది. సరిపడ డబ్బులు లేక పోవడంతో ఇంటి నిర్మాణ పనులను మధ్యలోనే నిలిపివేసింది. మండల కోఆప్షన్ సభ్యులు ఇమ్రాన్ ద్వారా విషయం తెలుసుకున్న జెడ్పీటీసీ ట్రస్టు సభ్యులచే సుజాత ఇంటి నిర్మాణానికి సిమెంట్, స్టీల్, ఇసుక, కాంక్రీట్, తదితర మెటీరియల్‌ను బుధవారం అందజేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీల సంఘం మండలాధ్యక్షుడు జోగు రమేశ్, విజయ్, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులపై సామాజిక తనిఖీ

యాచారం: సామాజిక తనిఖీ ప్రజా వేదిక సభకు ప్రజాప్రతినిధులకు సమాచారం ఇవ్వకపోవడం పట్ల ఎంపీపీ కొప్పు సుకన్య మండిపడ్డారు. యాచారం ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో బుధవారం ప్రజావేదిక సభ జరిగింది. 2021 నవంబర్ నుంచి 2023 మార్చి వరకు యాచారం మండలంలోని 24 గ్రామ పంచాయతీల్లో జరిగిన రూ. 9,75,54,482 ఈజీఎస్ నిధులు ఖర్చు గురించి సమావేశం నిర్వహించారు. ఈ నిధులకు సంబంధించి నాలుగు రోజుల పాటు ఆడిట్ సిబ్బంది సర్వే నిర్వహించారు. ఈజీఎస్ పనుల్లో వెలుగులోకి వచ్చిన వివరాలను ప్రజా వేదిక సభలో ఆడిట్ సిబ్బంది వివరాలు తెలియజేశారు. ఈ సామాజిక తనిఖీ సభకు ఎంపీపీ కొప్పు సుకన్య, డీఆర్‌డీఓ అడిషనల్ పీడీ నీరజ, ఏపీడీ సక్రియా, విజిలెన్స్ అధికారి కొండయ్య, ఎంపీడీఓ విజయలక్ష్మిలు హాజరై మాట్లాడారు. ప్రజావేదిక ప్రారంభంలో ఎంపీపీ కొప్పు సుకన్య మాట్లాడుతూ మండల స్థాయిలో జరిగే ప్రజా వేదిక సభకు ప్రజాప్రతినిధులు ఎందుకు రాలేదని అధికారులను ఆమె ప్రశ్నించారు. ప్రజాప్రతినిధుల రాకపోవడం పట్ల ఎంపీపీ అలక చెంది సభను బహిష్కరిస్తున్నట్లు, రేపటి వరకు వాయిదా వేయాలని డిమాండ్ చేశారు. అధికారులు ఎంపీపీకి నచ్చజెప్పి సభను మళ్లీ ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకున్నారు. ఎంపీపీ శాంతించడంతో ప్రజావేదిక సభ ప్రారంభమైంది. కూలీల డిమాండ్‌ను బట్టి పనులు కల్పించడం లేదని, పనులు చేసిన కూలీలకు పే స్లిప్పులు ఇవ్వడం లేదని, సకాలంలో బిల్లులు అందడం లేదని తెలియజేశారు. తాడిపర్తి గ్రామంలో అటవీ శాఖ ప్రాంతంలో ఉపాధి పనులు చేస్తే తమ బ్యాంకు ఖాతాల్లో కూలీ డబ్బులు జమ కావడం లేదని ఆ గ్రామ కూలీలు సభలో ఫిర్యాదు చేశారు. తాడిపర్తి సర్పంచ్ దూస రమేష్ మాట్లాడుతూ కూలీల సమస్యలపై పలుమార్లు ఫిర్యాదులు చేసినా స్పందన లేదన్నారు. ఎంపీడీఓ విజయలక్ష్మి జోక్యం చేసుకొని కూలీలకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.



మాట్లాడుతున్న కొప్పు సుకన్య